# ఆర్టీసీ బస్సులో దొంగతనం

## -90 లీటర్ల డీజిల్ అపహరణ

**కేశంపేట ఆగస్టు 11 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రాత్రి వేళ బస్సు నుండి గుర్తు తెలియని దుండగులు దాదాపుగా 90 లీటర్ల డీజిల్ అపహారణకు గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై గ్రామ పెద్దలకు సహాయం కోరగా, పల్లె బాలేశ్వర్ రూ.5,000వేలు, కానం ప్రేమ్ కుమార్ గౌడ్ రూ.3,000వేలు ఆర్థిక సాయం అందించారు. సహాయాన్ని అందించిన పల్లె బాలేశ్వర్, ప్రేమ్ కుమార్ గౌడ్ లకు బస్సు కండక్టర్ మరియు డ్రైవర్ కృతజ్ఞతలు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

**యాచారం, ఆగస్టు 11, ప్రభాతవార్త**

ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ చిన్నారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన బీరప్ప మానస దంపతుల కు ఇద్దరు కూతుర్లు చిన్న కూతురైన అవంతిక అరుబయట ఆడుకుంటున్న సమయంలో అటుగా వెళుతున్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ మూల మలుపులో చిన్నారి కనిపించకపోవడంతో అటు నుంచి తీసుకెళ్లాడు. ట్రాక్టర్ తో గాయాల పాలైన అవంతికను స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వర్షంతో వరిసాగు..పనుల్లో రైతులు బిజీబిజీ

### -నారుమడుల్లో నాట్లు వేసిన మహిళా కూలీలు

### -మల్లయ్య చెరువులోకి వస్తున్న వర్షపు నీరు



వరి నాటేందుకు కరియెడు దున్నుతున్న ట్రాక్టర్.

**నందిగామ ఆగస్టు 11 ప్రభాతవార్త**



తాటిగడ్డ తండాలో వరినారు మడుల్లో మహిళా కూలీలు

నందిగామ మండలంలో కురిసిన భారీ వర్షానికి రైతులు కరియదు పనుల్లో సాగులో నిమగ్నమయ్యారు. వరి నాటేందుకు సరిపడా వర్షం తోడు కావడంతో కరియడు మడులను ట్రాక్టర్లతో దున్నించి వరినారు నాటేందుకు సిద్ధం చేసుకు న్నారు. తాటిగడ్డ తండాలో రైతు జటావత్ శ్రీను నాయక్, రంగాపూర్‌కు చెందిన శివగళ్ళరాములు వరిసాగు కోసం నారు మడులను తయారు చేసుకున్నారు. వరణుడు కరుణించడంతో రైతులు భూ లక్ష్మమ్మకు పూజలు చేసి పండుగలు జరుపుకున్నారు. భారీ వర్షాలకు మల్లయ్య చెరువులోకి వర్షపు నీరు రావడం తో బోరుబావులకు ఇక డోకా లేదని తాగునీటికి, సాగునీటికి ఇక కష్టాలు తప్పా యని చుట్టూరా ఉన్న సల్వేంద్రిగుడ, రంగాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు యాచారంలో ఎమ్మెల్యే పర్యటన

**యాచారం, ఆగస్టు 11, ప్రభాతవార్త**

నేడు యాచారం మండల పరిధిలోని మాల్ యాచారం మేడిపల్లి నానక్ నగర్ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన నున్నట్లు యాచారం ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. సోమవారం ఎంపీడీవో ఓ ప్రకటన తెలుపుతూ.. మాల్ కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రారంభించ నున్నట్లు తెలిపారు. యాచారం మండలం కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి మరమ్మత్తునానంతరం పునర్ ప్రారంభోత్సవాన్ని, మేడిపల్లిలో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపనల కార్యక్రమాలు, నానక్ నగర్ సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభోత్సవాలు చేయను తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా కోరారు.

# మద్యం మాఫియా!




- అడ్డగోలుగా మద్యం విక్రయాలు ..విచ్చల విడిగా బెల్టు దందా
- బార్లను తలపిస్తున్న పర్మిట్ రూమ్‌లు
- అర్ధరాత్రి వరకు అమ్మకాలు

**తాండూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త :**

తాండూరు ఎక్సైజ్ సర్కిల్‌లో అడ్డగోలుగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఫుల్ బాటిళ్లను తెరిచి పెగ్గుల చొప్పున విక్రయిస్తున్నారు. సామాన్య, పేద వర్గాలు అధికంగా తాగే మందుబాటిళ్లను వైన్స్ షాపు నిర్వాహకులు విడిగా అమ్మకం చేపడుతున్నారు. కొన్ని షాపుల్లో ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు బీర్లు, విస్కీ అమ్ముతున్నట్లు సమాచారం. రెండేళ్ల క్రితం వేలంలో దక్కించుకున్న షాపుల గడువు త్వరలో ముగుస్తున్నందున అధిక ధరలను నిర్ణయించి అమ్మకాలు చేపడుతున్నారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. ఫుల్ బాటిల్ ధర కన్నా విడిగా మద్యం విక్రయిస్తే రెండింతలు లాభం వస్తుందని వైన్స్ నిర్వాహకులు అడ్డగోలుగా దందా చేపడుతున్నారు. ఒక్కోసారి కల్తీ మద్యం కూడా విక్రయించే ఆస్కారం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. తాండూరు ఎక్సైజ్ సర్కిల్‌లో పట్టణం, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాలలో మద్యం దుకాణాలు ఉన్నాయి. వైన్స్ నుంచి ప్రత్యేక వాహనాలలో గ్రామాలలో ఉన్న బెల్టు షాపులకు మద్యం రవాణా చేస్తున్నారు. వారానికి మూడుసార్లు ఆటోలలో మద్యం రవాణా చేస్తున్నారు. వైన్స్ షాప్‌లకు అనుబంధంగా కొనసాగుతున్న సిట్టింగ్ రూములు బార్లను తలపిస్తున్నాయి. తాండూరు పట్టణంలో మద్యం దుకాణాలకు ఆనుకుని అనేక చోట్ల పర్మిట్ రూములు నడుస్తున్నాయి. కొన్నింటికి అనుమతులు ఉన్నా, మరికొన్ని అక్రమంగా నడుపుతున్నారని సమాచారం. సిట్టింగు రూములకు, మద్యం వ్యాపారులకు ఉన్న సంబంధాల వల్ల బాటిల్‌పై అదనంగా ధరలు వసూలు చేస్తున్నారు. సిటింగ్ రూము నిర్వాహకులకు సమయపాలన లేకుండా పోయింది. ఉదయం నుంచే సిట్టింగ్ రూమ్‌లు తెరుచుకుంటున్నాయి. సిట్టింగ్ రూమ్‌లలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పర్మిట్ రూములను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న వైన్స్ నిర్వాహకులు అడ్డగోలుగా సంపాధిస్తున్నారు. పర్మిట్ రూముల్లో కేవలం నిలుచుకుని మద్యం సేవించి వెళ్లిపోవాలన్న నిబంధనలు ఉన్నా వెజ్, నాన్‌వెజ్ వంటకాలు చేసి బార్ల మాదిరిగా మందుబాబులకు అందుబాటులోకి తెచ్చారు.

### తాండూరులో పొరుగు రాష్ట్రాల మద్యం

కొంతకాలం క్రితం తాండూరు పరిసరాలలో కలకలం సృష్టించిన నకిలీ లేబుళ్ల అతికించి తయారు చేసిన మద్యంబాటిళ్లు మళ్లీ మార్కెట్లోకి ప్రవేశించినట్లు తెలుస్తున్నది. కొన్ని వైన్స్‌లకు రహస్యంగా సరఫరా చేస్తున్నారని సమాచారం. ఎక్కువగా గిరాకీ అయ్యే బ్రాండ్ల మద్యాన్ని తయారు చేస్తున్నారని తెలిసింది. గతంలో స్థానిక ఎక్సైజ్ కళ్లుగప్పి దందా జోరుగా సాగించారు. ఇలా ఉండగా పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం బాటిళ్లు తెచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. ప్రత్యేకంగా ఆయా రాష్ట్రాల సుంకం లేని మద్యాన్ని తెప్పిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చే లారీలలో మద్యం బాటిళ్లు రవాణా అవుతున్నట్లు సమాచారం. ఇటీవల హర్యానా నుంచి మద్యం బాటిళ్లు తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్న ముఠాను రాష్ట్ర ఎక్సైజ్ ప్రత్యేక నిఘా విభాగం అధికారులు గుర్తించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 11, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు కలెక్టర్‌కు విన్నవిస్తూ భూసమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయ తి, విద్యాశాఖ, ఆసరా పెన్షన్ లకు సంబంధించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులు సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలు వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సిఎంఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు ు చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్‌లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి, ఆర్‌డిఓ వాసుచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో...**

**రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులకు అధికా ప్రధాన్యతనిచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుధారుల నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యనివ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (61) ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ..**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను (అర్జీలను) ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 71ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు ఎంతో నమ్మకంతో సమస్యల పరిష్కారం కోసం వస్తారని వాటిని పరిశీలించి పరిష్కరించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో వాటిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. తిరస్కరించే ధరఖాస్తులను కూడ వాటికి గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యలను వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, పలువురు జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 75 మీటర్ల త్రివర్ణ పతకంతో ర్యాలీ



గుండ్లపోచంపల్లిలో త్రివర్ణ పథాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా 75 మీటర్ల జండాతో ర్యాలీ నిర్వహించారు మున్సిపాలిటీలోని పలు వీదుల గుండా ర్యాలీ పెద్ద ఎత్తన సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉన్నపుడే దేశం అభివృధి చెందుతుంది, పహాల్గమ్ దాడి తరువాత ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రత్యర్థి స్థావరాలను ముట్టిబెట్టిన తరువాత దేశ ప్రజల ఐక్యత అభినందనియం అని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి, పార్టీ ప్రధాన కార్యదర్శులు కృష్ణ, రామారావు, బీజేపీ నాయకులు కిషన్, శ్రీకాంత్, వెంకటేష్, సత్యనారాయణ, చెంచాల సురేష్, విక్రమ్,నాగరాజ్, నరేష్, నవీన్, ప్రవీణ్, అభిలాష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి నవనీత, యువమోర్చ నాయకులు శాంతన్ రెడ్డి, శ్రవణ్, యువజన సంగం నాయకులు, పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మైసమ్మ తల్లి బోనాలు

**కొందుర్గు, అగస్టు, 11, (ప్రభాతవార్త):**



బోనాలతో బయలు దేరిన భక్తులు

భక్తి శ్రద్దలతో మాలకట్ట మైసమ్మతల్లికి బోనాలను సమర్పించి వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ప్రతియేట శ్రావణమాసంలో రెండవ సోమవారం మండల కేంద్రంలోని మాలకట్టపై వెలసిన మైసమ్మ దేవతకు పూర్వం నుంచి బోనాలు సమర్పించటం ఇక్కడి ఆనవాయితిగా వస్తుంది. స్థానికుడైన మాజి వైస్ ఎంపిపి రాజేష్‌పటేల్ తెలంగాణ సాంప్ర దాయ పద్దతిలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అలాగె గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారికి బోనాలు సర్పించారు. కార్యక్రమంలో పటెల్ ప్రవీణ్, ప్రభులింగం, సతీష్, రవిశంకర్, చంద్రశేఖర్, జంగయ్య, జనార్ధన్, వెంకటయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

### -తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారుల,సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి,పాల్గొన్న మేనేజర్ శ్రవన్ తదితరుల దృశ్యం

తూంకుంట మున్సిపాల్టీకి చెందిన ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆ మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి కోరారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు,సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి మాట్లాడుతూ ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, ఇతరు పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధించటం జరుగుతుందని అన్నారు. మున్సిపాల్టీ పరిధిలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లను త్వరితగతిన పూర్తి చేయటం జరుగుతుందని కమిషనర్ జ్యోతి తెలిపారు. బిల్‌కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో పలు అంశాలపై సమీక్ష సమావేశంను కమిషనర్ నిర్వహించారు. ఇంటిపన్నులు, ట్రేడ్‌లైసన్లు, టౌని ప్లానింగ్ అంశాలు, శ్మశానవాటికలో మౌళిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో వసతుల కల్పన, విద్యాసంస్థల్లో మౌళికవసతులు, రెసిడెన్షియన్ స్కూల్స్‌లో మౌళికసదుపాయాలు పలు అంశాలపై ఆమె సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, బిల్‌కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



ఇంటిగ్రెటెడ్ పాఠశాల స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు,అగస్టు, 11, (ప్రభాతవార్త):** కొందుర్గు మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకస్మిక పర్యటన చేశారు. మొదటగా తాహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం లో సిబ్బంది కొరత అదేవిధంగా రెవిన్యూసదస్సు లోని సమస్యల పరిష్కారం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచే కలెక్టర్‌తో మాట్లాడారు. కార్యాలయంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని తెలిపారు. త్వరగా రెవిన్యూ సమస్యల పరిష్కారం,కొత్తరేషన్ కార్డులు, రేషన్ కార్డులో కొత్త వారిని చేర్పులు చేయాలని సూచించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన చేసిన స్థల పరిశీలన చేసి వెంటనే 15 రోజులలో పనులు మొదలు పెట్టాలని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సరిత,తాహసిల్దార్ రమేష్,ఇంచార్జ్ ఎంపీ డీఓ గణపతి,విక్రమ్,ఏఈ,ఎంఈఓ,సర్వేయర్ అంజనేయులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 12 మేక పిల్లలు మృతి

**ధారూరు, ఆగష్టు 11, ప్రభాతవార్త:**



కుక్కల దాడిలో 12మేక పిల్లలు మృతి చెందిన ఘటన ధారూర్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలం పరిధిలోని అంతరం గ్రామంలో వీధి కుక్కలు దాడిచేయడంతో చాకలి యాదయ్య కు చెందిన 12 మేకపిల్లలు చనిపోయాయి. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, గ్రామానికి చెందిన చాకలి యాదయ్య మేకలు మేపుకుని జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం బంధువుల పెళ్లికి వెళ్ళాడు. తిరిగి వచ్చి చూడగా వీధి కుక్కలు మేక పిల్లలపై దాడి చేసి చంపేశాయి. ఈ దాడిలో 12 మేకపిల్లలు చనిపోయాయి. దీంతో సుమారు లక్ష మేర నష్టం వాటిల్లిందని బాధితుడు లబోదిబోమంటున్నారు. యాదయ్య కుటుంబానికి మేకలే ఆధారం కావడంతో.. ఎలా జీవనం కొనసాగించాలని ఆందోళన చెందుతున్నాడు. ప్రభుత్వం తన ను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## నందివనపర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా సామ సంతోష్



నందివనపర్తి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ సభ్యులు

**యాచారం, ఆగస్టు 11, ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో పెద్దమ్మ గంగాదేవి ఆలయం ప్రాంగణంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నికలు సోమవారం నిర్వహించారు. అధ్యక్షులుగా సామ సంతోష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా మాదారం యాదగిరి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా భాషమోని లింగం ముదిరాజ్, సలహాదారులుగా నూకం యాదగిరి ముదిరాజ్, సామ బాలకృష్ణ ముదిరాజ్, సామ రఘు ముదిరాజ్, నూకం రామస్వామి ముదిరాజ్, గుండె మోని గణేష్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో విశ్వాసంతో ఈ బాధ్యత అప్పగించిన సంఘం పెద్దలకు కులస్తులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాములు ముదిరాజ్, నూకం మహేందర్ ముదిరాజ్,మేకం శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్‌కి ఎయిర్ బస్ నుండి విశిష్ట గుర్తింపు



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 11,ప్రభాతవార్త.**

దేశంలోని ప్రముఖ ఎం.ఆర్.ఓ. సంస్థగా పేరుగాంచిన జీఎంఆర్ ఏరో టెక్నిక్ జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్, దాని బేసిక్ ఎయిర్క్రాఫ్ట్ మింటెనెన్స్ ఇంజినీరింగ్ శిక్షణా కార్యక్రమానికి ఎయిర్ బస్ మింటెనెన్స్ ట్రైనింగ్ సెంట్రల్ ఎంటిఓ అధికారిక గుర్తింపు లభించింది. స్కూల్ నిర్వహిస్తున్న ఈస పార్ట్ 147. డీజీసిఏ కార్ 147 అనుబంధ ప్రాథమిక శిక్షణా సంస్థలు, ఎయిర్ బస్ నమోదు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి అనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. ఇందుకోసం ఎయిర్బస్ వారు స్వయంగా తమ అంతర్గత నాణ్యతా ప్రమాణాలు, అనుగుణతా ప్రమాణాల మేరకు సమగ్రంగా పరిశీలించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అలవరచే శిక్షణను అందించడమే స్కూల్ ప్రధాన లక్ష్యమని, విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రీయ జ్ఞానం, నైపుణ్యాలు కల్పించేందుకు ఈ గుర్తింపు తీవ్రమైన ప్రోత్సాహాన్ని ఇస్తుందని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్థిరమైన, సమగ్ర విమాన శిక్షణా వ్యవస్థను భారతదేశంలో అభివృద్ధి చేయాలన్న జీఎంఆర్ ఏరో టెక్నిక్ దృష్టికోణంలో ఇదొక కీలక మైలురాయి. జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షులు, అకౌంటబుల్ మేనేజర్ అశోక్ గోపినాథ్ మాట్లాడుతూ ఎయిర్బస్ నుండి ఈ గుర్తింపు లభించడాన్ని మేము గౌరవంగా భావిస్తున్నాం. ఇది మా శిక్షణా నాణ్యతకు, నైపుణ్య పరిజ్ఞానంలో ఉన్న గొప్పతనానికి గుర్తింపు అని పేర్కొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



శివ పార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**దుద్యాల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో శివనామస్మరణలు మారుమోగాయి. సోమవారం గ్రామ శివారులో ఉన్న వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వీరభద్రుడికి శివయ్యకు ప్రత్యేకంగా రుద్రాభిషేకం జరిపించారు. ప్రత్యేక పూజలతో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం సమయంలో శివపార్వతులకు సాంప్రదాయపద్ధంగా వేదమంత్రాలతో కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగ నిర్వహించారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలకు దుద్యాల్, బొంరాస్ పేట్ మండలాలకు చెందిన పరుగులు రాజకీయ ప్రముఖులు, ప్రజలు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు.

## రైతులందరు బీమా చేయించుకోవాలి

### .మండల వ్యవసాయ అధికారి

**దోమ.ఆగస్టు 11 ప్రభాతవార్త.**

కొత్తగా భూమి పట్టా పాసుపుస్తకాలు వచ్చిన రైతులందరు రైతు బీమా చేయించు కోవాలని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రబాకర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమ మండలములో కొత్తగా భూమి పాసుపుస్తకాలు వచ్చినట్లు తమకు సమాచారం వచ్చినట్లు తెలిపారు. పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 13 తేదిలోపు ఆయా గ్రామాలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు. రైతు అకాలంగా మరణిస్తే రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు అయిదు లక్షల రూపాయలు పరిహారం అందించి రైతుకు సంబందించిన నామిని పేరునబ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతతుందని తెలిపారు. సంవత్సరమునకు ఒకసారి అగష్టు నెలలో రైతుబీమా చెసుకునే అవకాశం ఉంటుందని. రైతు బీమాతో పాటు గతంలో ఉన్న బీమాకు సంబందించిననామిని మరణిస్తే కొత్తగా నామిని ని మార్చుకునే అవకాశం ఉన్నదని అన్నారు. రైతులు రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆదార్‌కార్డు, బ్యాంకు ఖాతాపుస్తకం, జిరాక్స్‌లు, దరఖాస్తు పారం తీసుకొని ఆయా గ్రామాల్లో ఉన్న రైతులవేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని కోరారు.

## రైతు బీమా కోసం దరఖాస్తుల ఆహ్వానం

**షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమాకోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి క్రిష్ణ మోహన్ తెలిపారు. రైతు బీమా పథకం కింద తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రీమియం ఉచితంగా చెల్లించి సహజ మరణం చెందితే కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందజేస్తుందన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతు బీమాకు అర్హులని దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాసు పుస్తకం, 05 జున్ 2025వ తేదీ వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం కలిగి ఉన్న రైతులు తమ దరఖాస్తు పత్రాలను స్థానిక ఏఈవో లకు అందజేయాలన్నారు.



అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్య అధికారులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు



విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు అందిస్తున్న కడా ప్రత్యేక అధికారి



విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న అధికారులు

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**దుద్యాల్ మండలంలో..**

**దుద్యాల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులు నివారిస్తాయని హకీంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వందన రాజన్, దుద్యాల్ డాక్టర్ విద్య తెలిపారు. విద్యార్థుల్లో నులిపురుగుల నివారణకు గా ను, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం దుద్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలు, చెట్టుపల్లి తండా కేజీబీవీ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రాలు వేశారు. 1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. నులిపురుగుల ు నివారించి, రక్తహీనత ను అధిగమించేందుకు, రోగ నిరోధక శక్తి పెంపొందించేందుకు మాత్రలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయరామారావు, ప్రిన్సిపాల్ రాధిక, శ్వేత, రఘు, ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం రాములమ్మ, ఆశ కార్యకర్తలు స్వాతి, సరిత పాల్గొన్నారు.

**కుల్కచర్ల మండలంలో...**

**కుల్కచర్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త ః** ప్రతి తల్లిదండ్రులు విధిగా ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని కుల్కచర్ల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య కేంద్రం ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉన్నాయని విధిగా ప్రతి ఒక్క విద్యార్థినిలు విద్యార్థులు ఆల్బెండజోళ్ళు మాత్రం వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బొలసని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, స్థానిక ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు చందర్, బిజెపి కార్యవర్గ సభ్యుడు గాజ మహిపాల్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఆనందం, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొడంగల్ మండలంలో..**

**కొడంగల్, అగష్టు 11ప్రభాతవార్త :** నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యంగా ఉంటారని కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్‌లతో కలిసి విద్యార్దులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భోజనం చేసే సమయంలో కాళ్ళు, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, చేతి గోర్లను తొలగించుకోవాలని సూచించారు. పరిశుభ్రంగా ఉంటే ఏలాంటి రోగాలు దరిచేరవని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో...**

**షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణకు పిల్లల ఆరోగ్యానికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వెయ్యాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని షాబాద్ బాలుర పాఠశాలలో సోమవారం పిల్లలకు అల్బెండజోల్ పాత్రలను షాబాద్ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ తో కలిసి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారం రోజులపాటు నిర్వహించే నులిపురుగుల నివారణ జాతీయ దినోత్సవ సందర్భంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల కలిగిన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వెయ్యనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా వేస్తున్న అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా పిల్లలకు వేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఈ మాత్రలు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూపర్వైజర్ సృజన, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నులి పురుగులు నిర్మూలిద్దాం : మండల వైద్యాధికారి మేఘన

**కోట్‌పల్లి, ఆగస్టు 11,ప్రభాతవార్త;**

అల్బెండజోల్ మాత్రలు వేసుకోని నులిపురుగును నిర్మూలిద్దామని మండల వైద్యాధికారి మేఘన అన్నారు సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల అవరణలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. కడుపులో నులి పురుగులు ఉండటంతో పిల్లలు ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారన్నారు. వీటి నివారణే లక్ష్యంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం నిర్వహించెందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా ఫిబ్రవరి 10,న మొదటి విడుత, మరియు ఆగస్టు 10,న రెండో విడుత ఈకార్యక్రమం నిర్వహిస్తోంది ఈ ఏడాది నిర్వహించాల్సిన మాత్రల పంపిణీ కార్యక్రమం వివిధ కారణాలతో వాయిదా వేయడం జరిగిందని ప్రస్తుతం ఈనెల 11, 18, తేదిల్లో ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. నులిపురుగులున్న పిల్లల్లో రక్తహీనత, మరియు పోషకాహర లోపం ఆకలి మందగించడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం అతిసారం, మలంలో రక్తం పడటం, వయస్సుకు తగిన ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. రెండేళ్లలోపు పిల్లలకు సగం మాత్ర, 200, ఎంజీ, 2, సంవత్సరాలు నుంచి 3, సంవత్సరాలు వారికి ఒక మాత్ర 400, ఎంజీ, పోడి రూపంలో అందించాలన్నారు. 3,సంవత్సరాలు నుంచి 19, సంవత్సరాల లోపు వారికి ఒక మాత్ర 400, ఎంజీ, చప్పరించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి ఈ మాత్ర వేసుకుంటే నులిపురుగుల సమస్య నుంచి బయట పడవచ్చాన్నారు. అల్బెండజోల్ మాత్రలతో ఎలాంటి దుష్పరిణామాలు అపోహలు అవసరం లేదని 19, ఏళ్లలోపు వారంతా మాత్రలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. మధ్యాహ్న భోజనం తరువాత మాత్రమే వేసుకోని గంటపాటు నీరు తాగకుండా ఉండాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, వైద్య సిబ్బంది ఖయ్యుం, ఆశావర్కర్, ఉపాధ్యాయులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు,



కోట్‌పల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న మండల వైద్యాధికారి మేఘన,

## అన్ని రంగాల్లో అభివృద్ధే మా ధ్యేయం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి ఆగష్టు11 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో అని రంగాల్లో అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వికారాబాద్ డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి-లక్నాపుర్ రహదారి విస్తరణలో భాగంగా కల్వర్టుల నిర్మాణ పనులను, పరిగి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని గుర్తుచేశారు.. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు..రోడ్డు నిర్మాణం పూర్తయితే దాదాపు 15 నుంచి 20 గ్రామాల ప్రజలకు మేలు కలుగుతుందని, ముఖ్యంగా రోడ్డు మార్గంలోని సంక్షేమ హాస్టళ్లు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల ప్రయాణ సమస్యలు తొలుగుతాయని అన్నారు. మార్గంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణ లో భాగంగా హైదరాబాద్ అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. రూపాయలు, రూ.1050 కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారికి పర్యావరణవేత్తలు కూడా సహకరించారని అన్నారు. మన్నెగూడ నుంచి కొడంగల్ మీదుగా వెళ్లే కర్ణాటక సరిహద్దు వరకు నాలుగు లైన్ల రహదారి మంజూరైందని, దాదాపు రూ.2000 కోట్లతో నిర్మిస్తున్న ఈ రోడ్డుకు త్వరితగతిన పూర్తి చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని రోడ్డు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ,ప్రాంతీయ అభివృద్ధికి ఊతం అవుతుందని పేర్కొన్నారు.



## ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా!

**మర్పల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త :**

మర్పల్లి మండలంలోని పలు ప్రమాదకరమైన వాగుల్లో లోలెవెల్ వంతెనలు ఉండడంతో వర్షాకాలంలో వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో వాగులు దాటడానికి వెళ్లి పలువురి ప్రాణాలుపోతున్న వంతెనలు నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి కనబరుస్తున్నారని పలువురు అంటున్నారు. మండలంలోని సిరిపూరం, వీర్లపల్లి, తిమ్మపూర్, కుడుగుంటా, గురంగట్టు, వాగులపై ఎతైన వంతెనలు లేకపోవడంతోభారివర్షాలు కురిచినప్పుడు వాగులు ప్రమాదకరంగా మారుతు ప్రాణాలు బలికోంటున్నాయి. గత మూడు సంవత్సరాల క్రితం 30జులై 2021 రోజు మధ్యాహ్నం సమయంలో భారీ వర్షం కురవడంతో మొమిన్‌పేట్ మండలంలో పెండ్లి విందులు ముగించుకొని మర్పల్లి మండలంలోని పెండ్లి కుమారుని గ్రామమైన రావులపల్లికి గ్రామానికి వస్తున్న పెండ్లి వారు సిరిపూరం వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో అక్కడినుండి వెళ్లలేక తిమ్మాపూర్ నుండి వెల్లి తిమ్మాపూర్ వాగులో కారు కొట్టుకు పోవడంతో నాడు పెండ్లి కూతురుతో పాటుమరో ఇద్దరు వగులో కోట్టుకుపొయిన సంఘట విధితమే. గురంగట్టు వాగులో ఆటో కోట్టుకుపోగా మహీళ మృతి చెందింది. సిరిపూరం వాగులో పలు సార్లు పలువురు కొట్టుకు పోయి ప్రాణాలతో బయటపడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈవాగు వసైచాలు మర్పల్లి మొమిన్‌పేట్‌కు రాకపోకలు గంటలతరబడి బందవుతాయి. రావడానికి కాని, పోవడానికి కాని మరో మార్గం లేకపోవడంతో వాగు వరద నీరుతగ్గేవరకు ఉండవలసి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. గతంలో ప్రజల ప్రాణాలు పోయినప్పుడు ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వెంటనే బ్రిడ్డిలు నిర్మిస్తామని, ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి అమలుకు నోచుకోలేదని పలువురుఅంటున్నారు. వాగులు వచ్చిప్పుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, వాగులు దాటుతున్నారు. ఈవాగులపై వంతెనలు నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.



ఉపొంగిన సిరిపూరం వాగు రాకపోకలు బంద్,

## ప్రజలు ఐక్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది

**మేడ్చల్, ఆగస్టు 11, ప్రభాతవార్త ః** దేశభక్తిని చాటిచెప్పేలా మేడ్చల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 75 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకంతో మేడ్చల్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో, బీజేపీ యువమోర్చా సహకారంతో బీజేపీ నాయకులు, యువమోర్చా కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు కలిసి పురవీధుల్లో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ ఎం.డీ.ఓ. కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ భారీ తిరంగా యాత్ర, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం మీదుగా హౌసింగ్ బోర్డు వరకు కొనసాగింది. విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా జాతీయ జెండాను మోస్తూ భారత్ మాతా కి జై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉన్నప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇటీవల పహల్గామ్ దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రత్యర్థులకు దీటైన సమాధానం చెప్పిన మన వీర జవాన్ల త్యాగాలు మరువలేనివని అన్నారు. దేశ ఐక్యత కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, లవంగ శ్రీకాంత్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, నాయకులు చిర్ల సత్యనారాయణ, సర్వేశ్వర్ రెడ్డి, విష్ణు మూర్తి, సురేందర్ రెడ్డి, అవినాష్ చారి, వంశీధర్ రెడ్డి, మల్లారెడ్డి, డి.సాయి కుమార్, వెంకటేష్, నర్సింగ్ రావు, అనిత, శోభా రెడ్డి, అనిల్ రెడ్డి, ఈశ్వర్ కుర్మ, మహేష్ గౌలికర్, జాకట బాబు రాజు, కేశవ రెడ్డి, ప్రణయ్, మహేందర్, నరేందర్, వెంకటేశ్వర్లు, యువజన సంఘ నాయకులు, పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

## ప్రయాణీకులతో కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్



ప్రయాణికులతో రద్దీగా మారిన కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్

**కొడంగల్, అగష్టు 11ప్రభాతవార్త**

కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. వరలక్ష్మీ వ్రతం, రాఖీ పౌర్ణమితో పాటు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రావడంతో పట్టణ ప్రాంతాల నుంచి పల్లెలకు చేరుకున్న జనం సెలవులు ముగియడంతో తిరిగి పట్టణాల పట్టారు. సోమవారం కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ జనంతో రద్దీగా మారింది. ఏ బస్సులో చేసినా ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేయూత





ప్రధానోపాధ్యాయునికి రూ.5 వేలు అందజేస్తున్న వంకాయల నారాయణరెడ్డి.

**నందిగామ ఆగస్టు 11 ప్రభాతవార్త**

చదువుల్లో ప్రతిభా పాటవాలు కనబడచడం కోసం వారిని ప్రోత్సహించేందుకు నందిగామ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ , ప్రముఖ న్యాయవాది వంకాయల నారాయణరెడ్డి బ్రదర్స్ఒక్కో పాఠశాలకు ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన అమ్మ కీర్తిశేషులు తిరుమలమ్మ జ్ఞాపకార్థం రూ.5 వేల చొప్పున అందజేసి అందరికీ ఆదర్శమయ్యారు. షాద్నగర్ నియోజకవర్గం లోని 38 హై స్కూల్లో పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం తన అమ్మ సంవత్సరికం రోజున వంకాయల నారాయణరెడ్డి విద్యార్థులకై ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీన రూ.2 లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు రూ. 5 వేల చొప్పున అందజేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**కేశంపేట ఆగస్టు 11 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని దేవుని గుడి తాండ కు చెందిన కేతావత్ దేప్లీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మృతురాలి అంతక్రియల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామమునకు చెందిన కాంగ్రెస్ నాయకులు కిషన్, దశరథ్, రాము, రవి, బాబు, శ్రీను, వినోద్, శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

**తలకొండపల్లి ఆగస్టు 11, ప్రభాతవార్త:**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో సోమవారం నాడు నిర్వహించిన బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామ దేవతలను దర్శించుకుని గ్రామానికి మంచి జరగాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని గ్రామదేవతలకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్, నరేందర్ గౌడ్ మట్టంజయ రాజశేఖర్ మచందర్ మల్లయ్య శీను నవీన్ గౌడ్ సురేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్పల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కొటమర్పల్లి గ్రామానికి చెందిన పోచారం బాస్కర్ అనారోగ్యంతో ఆదికారం నాడు మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టిఅద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 5000వేల పూపాలు అందజేయగామండల పార్టీ ప్రదాన కార్యదర్శి రాచన్న, రమేష్, రాజు, రాములు పలువురు నాయకులు గ్రామ పెద్దలు మృతుడి తండ్రి అంతయ్యకు 5000 నగాదును అందజేశారు.

# 19 సంవత్సరాల్లోపు వారికి అల్బెండజోల్ మాత్రలు వేయించాలి : కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కొత్తగడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంవత్సరం వయస్సు నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే)ను పురస్కరించుకొని పట్టణంలోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన (నేషనల్ డి వార్మింగ్ డే)ను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు ండి 19 సం వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2



విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర ను చూర్ణం చేసి నీటిలో, పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే మాత్రలు వేయ ంనట్లు తెలిపారు. నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని,ఈ సమస్యల నివారణకు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నంతినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురు గుల నివారణ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులు నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసు కోవడం మంచిదన్నారు.ఈరోజు మాత్రలు వేసుకోని పిల్లలకు మంగళవారం నుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్ట నున్నట్లు కలెక్టర్ తెలి పారు. అంగన్వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలు ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యం నాణ్యత ను పరిశీలించారు. మె నూ ప్రకారం భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో న్యూపవర్ కుంగ్‌ఫు విద్యార్థులు సత్తా



కరాటేలో నరపతిభన కనబర్చిన విద్యార్థులతో మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని న్యూ పవర్ కుంగుపు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లోని రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో ఈ అకాడమీకి చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ పోటీల్లో రాహుల్, చేతన్, ప్రేమ్ మొదటి స్థానంలో నిలిచి విజేతలుగా నిలిచారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి వీరు ఈ విజయాన్ని సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ఛాంపియన్ షిప్‌ను విజయవంతంగా నిర్వహించిన వెంకటేష్ మాస్టర్‌ను ఆయన అభినందించారు. క్రీడల్లో పిల్లలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కనకం యాదవ్ తల్లిదండ్రులకు సూచించారు. క్రీడల వల్ల శారీరక, మానసకి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ బాలరాజ్, నంది అవార్డు గ్రహిత అహ్మద్‌ఖాన్ , శివకృష్ణ మాస్టర్‌తో పాటు పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం

### -డాక్టర్.అమూల్య ప్రియదర్శిని



విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను వేస్తున్న వైద్యాధికారిణి

**దౌల్తాబాద్,ఆగస్టు 11,ప్రభాతవార్త:**
నులిపురుగుల నివారణలో భాగంగా సోమవారం చంద్రకల్ గ్రామంలోని మెథడిస్ట్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్.అమూల్య ప్రియదర్శిని పంపిణి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్.అమూల్య ప్రియదర్శిని మాట్లాడుతూ...నులిపురుగుల నివారణతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. మండలంలోని ప్రతీ పాఠశాల,అంగన్వాడీ,కళాశాలలోని విద్యార్థులందరికి మాత్రలు పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్,సూపర్ వైజర్ రఫీ,ఎఎన్ఎం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞాలతో సమాజ ప్రశాంతత



యజ్ఞం చేస్తున్న భక్తులు, పాల్గొన్న వితల్‌రావు ఆర్య, మచ్చ సుధాకర్‌రావు

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 11, ప్రభాతవార్త :**
యజ్ఞాలు చేయడం వల్లన పమాజంలో ప్రశాంతత నెలకొంటుందని ఆర్య ప్రతినిధి సభా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రధాన్ వితల్‌రావు ఆర్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆర్య సమాజ్ భవనంలో నిర్వహించిన యజుర్వేద పారాయణ యజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజ్ఞం చేయడం వల్లన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. అలాగె వాతవరణంలో కాలుష్య నిరవాణ జరుగుతుందని ఆయన పెర్కోన్నారు. యజ్ఞాలు చేయడం వల్లన మానసిక ప్రశాంతత ఏర్పాడుతుందని, ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని పెర్కోన్నారు. ప్రతి సంవత్సరం జిల్లెడు చౌదరిగూడలో యజ్ఞాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ధైవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. భక్తి భావన కలిగివున్న వారు ఇతరులకు హాని చేయరని ఆయన తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్‌రావు, కొనెరు నర్సింగరావు, కొనెరు శ్రీనివాస్, చిన్నయ్య, బస్వరాజు, శివరాజు, మురళి, స్వామి, వేణు. పెంటయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా...?

### -అద్వానంగా తయ్యారైన మోత్కుపల్లి, బార్వాద్ రోడ్డు

### -తృటిలో తప్పిన కారు ప్రమాదం



మోత్కుపల్లి నుంచి బార్వాద్ వేళ్ళేమార్గ మధ్యలో కల్వార్టు దగ్గర గుంతలో పడిపోయిన కారు,

**కోట్‌పల్లి, ఆగస్టు 11,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామం నుంచి బార్వాద్ వెళ్ళే రహదారి పూర్తిగా అద్వనంగా తయ్యారై కంకర తేలి ఉంది దింతో వచ్చే వాహనలు ఇబ్బందులు పడుతూ ప్రమాధలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులకు కనీసం స్పాచి వర్కు చేయాలని ఎన్నిసార్లు మోరపెట్టుకున్న అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు వాహనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు మోత్కుపల్లి నుంచి బార్వాద్ వెళ్ళుతున్న కారు మోత్కుపల్లి గ్రామ సమీపన ఉన్న కల్వర్టు పూర్తిగా గుంతపడి ఉన్నది గమనించకపోవడంతో గుంతలో కారు పడిపోయింది. ఎవరికి కుడా ఎలాంటి ప్రమాధం చోటు చేసుకోలేదని. కారు తీయడానికి గ్రామస్థుల సహాయంతో తాడుతో కట్టి గుంజడం జరిగిందని వాహన దారులు పేర్కోన్నారు. రాత్రి వేళ్ళలో వాహనలపై వేళ్ళలంటే ఇబ్బందులకు గురి అవుతున్నామని గ్రామస్థులు, వాహనదారులు తీవ్రంగా అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కనీస స్పాచి వర్కు చేసి ప్రమాధలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడం తగదు : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి ఆగష్టు 11 ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లా ,పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి జాతీయ ఎలక్షన్ కమిషన్ తీరుపై మండిపడ్డారు .. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన లోక్ సభాపక్ష నేత రాహుల్ గాంధీకి ఎలక్షన్ కమిషన్ వివరణ ఇవ్వకుండా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు..లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం సాధించడంలో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తూ తగు సాక్షాలను మీడియా ముందు వ్యక్తపరిచారని గుర్తు చేశారు. మహారాష్ట్ర లో ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్టు ఓటర్ లిస్ట్ లో నమోదు చేశారని, సరైన ఇంటి అడ్రస్ లేకుండా కొన్ని వేల ఓట్లున్నాయని, ఒకే వ్యక్తికి చెందిన నాలుగైదు ఓట్లు చేయించి ఎన్నికల్లో గెలిచారని రాహుల్ గాంధీ ఆరోపించారని తెలిపారు. ఒక పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లకు పైగా అక్రమ ఓట్లు ఉన్నట్టు గుర్తించి, వాటిని సాక్షాధారాలతో సహా రాహుల్ గాంధీ మీడియా ముందు పొందుపరిస్తే , ఎలక్షన్ కమిషన్ వివరణ ఇవ్వకుండా రాహుల్ గాంధీకి నోటీసు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి సుమారు 25 ఎంపి సీట్లలో ఇలాంటి చర్యలు చేపట్టే అధికారంలోకి వచ్చిందని, ఆ 25 సీట్లలో కూడా బిజెపి అతితక్కువ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ లిస్టును డిజిటల్ రూపంలో ఇవ్వకుండా ప్రతులలో ఇచ్చి, లోతైన



పద్ధతుల్లో విశ్లేషించకుండా అడ్డుకుంటుందని, బిజెపిని అధికారం చేపట్టడానికి ఎలక్షన్ కమిషన్ పనిచేసిందని, చేస్తుందని రాహుల్ గాంధీ నిర్దిష్టమైన ఆరోపణ చేశారన్నారు.. నోటీసుల పట్ల కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన జవాబు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు,రాజ పుల్లారెడ్డి,తౌరియా నాయక్,గోపాల్, సర్వర్,అయూబ్,ఆనంద్,నాగవర్ధన్,వెంకటేష్,భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ బాధితులకు మెరుగైన సేవలు

- జిల్లా ఆసుపత్రిలో ఐదు కొత్త మిషన్‌ల ఏర్పాటు
- ప్రారంబించిన ఆరోగ్య శ్రీ జీఎం రాంబాబు

**తాండూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో దయాలసిస్ బాధితులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు ఆరోగ్య శ్రీ జీఎం డాక్టర్ రాంబాబు తెలిపారు. తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో దయాలసిస్ బాధితుల కోసం నూతనంగా 5కొత్త మిషన్‌లను ఏర్పాటు చేశారు. సోమవారం ఆరోగ్య శ్రీ జీఎం డాక్టర్ రాంబాబు, డీవైఈఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆరోగ్యశ్రీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సతీష్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ వీరేశం, తెలంగాణ దయాలసిస్ అపెక్స్ మేనేజర్ కిషోర్‌కుమార్ తదితరులతో కసిలి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరులో ప్రస్తుతం 60మంది రోగులకు కేవలం 8మిషన్‌లు మాత్రమే వినియోగిస్తున్నారని తెలిపారు. సరిపడా మిషన్లు లేకపోవడంతో బాదితులు ఇబ్బందులకు గురైతున్నట్లు దృష్టికి రావడంతో ప్రభుత్వం మరో 5కొత్త మిషన్‌లను మంజూరు చేసిందని వివరించారు. ఈ మిషన్‌లతో డయాలసిస్ బాధితులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 60మంది రోగులతో పాటు వేయిటింగ్‌లో ఉన్న మరో 30మంది సేవలు వినియోగించుకోనున్నట్లు వెళ్లడించారు. ఈ కార్యక్రమంలో క్లీనికల్ మేనేజర్, ఆరోగ్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ మిషన్‌లను ప్రారంభించిన ఆరోగ్య శ్రీ జీఎం రాంబాబు

## సిసి రోడ్డుపైనే పశువుల పాగా

- -రొచ్చుతో దుర్గంగ భరితం
- -దోమలు, ఈగల స్వైరవిహారం
- -విష జ్వరాల బారిన కాలనీ వాసులు !
- -ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు

**పెద్దేముల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల కేంద్రంలోని వార్డు నెంబర్ 6లో సీసీ రొడ్డు పైనే పశువులను కట్టేయడంతో కాలనీ వాసులు ఆందోళనచెందుతున్నారు. సీసీ రొడ్డుపై గెదెలను కట్టెయడంతో వాటి పేడ, రొచ్చుతో కాలనీ దుర్గంధభరితంగా మారిందని భాధితులు ఆరోపిస్తున్నారు. సీసీ రొడ్డు పక్కనగుంత ఏర్పడి అందులో గెదెల పేడ, రొచ్చు పేరుకుపోయి కంపు కొడుతోందని వాపోతున్నారు. దీంతో దోమలు,ఈగలు స్వైరవీహారం చేయడం వల్ల కాలనీవాసులుఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దోమలు, ఈగల బారిన పడి టైపాయిడ్, మలేరియా, డెంగ్యు వ్యాదుల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గతఆరు నెలలుగా దుర్గందాన్ని భరిస్తు వివిద రోగాల బారిన పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రొడ్డుపై యదేచ్చగా గెదెలను కట్టెసిన అడిగేనాథుడు లేకపోవడం ఆశ్చర్యకరమని అంటున్నారు. సీసీ రొడ్డును వేసింది కాలనీ వాసుల సౌకర్యం కోసమా లేదా పశువులను కట్టెయడానికా అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు



పెద్దేముల్‌లో సీసీ రొడ్డుపైనే గెదెలను కట్టెసిన దృశ్యం

విన్నవించిన పెడచెవిన పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. పేరుకే మండల కేంద్రమని తమసమస్యలు ఎవరు పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు మండిపడుతున్నారు. సంబందిత అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో విసిగి వేసారిన భాధితురాలుచాకలి గోపమ్మ సోమవారం ప్రజాదర్బార్‌లో పిర్యాదు చేశారు.

**పంచాయతీ కార్యదర్శి లాలప్ప వివరణ :** సీసీ రొడ్డుపై గెదెలను కట్టెయడంతో పేడ, రొచ్చుతో కాలనీ దుర్గంద భరితంగా మారిందని పంచాయతీ కార్యదర్శి లాలప్పను వివరణ కోరగా, పలుమార్లు పశువుల యజమాని రమేష్‌కు చెప్పిన పట్టించుకోలేదని, అందుకు నోటిసు పంపించామని, నోటిసు తీసుకోకపోవడంతోఆయన ఇంటికి అతికేసి వచ్చామని వివరణ ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు



బాధిత కుటుంబానికి డిపాజిట్ రిసిప్ట్ అందజేస్తున్న మిత్రులు

**యాచారం,ఆగస్టు 11, ప్రభావతవార్త :**
చిన్న నాటి మిత్రుడు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుమార్తె పేరు మీద రూ. 50 వేలు రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసిన స్నేహితులు. వివరాల్లోకి వెళ్తే యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న2008 09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన సద్గుణ చారి కి ఒక కూతురు,కుమారుడు ఉన్నారు. తోటి పూర్వ విద్యార్థులు అందరు కలిసి సద్గుణ చారి కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలకు డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేశారు. సోమవారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు. అందుకు గ్రామస్తులు హార్షం వ్యక్తం చేస్తు న్నారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన కాంగ్రేస్ నాయకులు

**కొడంగల్,ఆగష్టు 11ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని యువజన కాంగ్రేస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.సోమవారం హైద్రాబాద్ జూబ్లీ హిల్స్‌లోని సీఎం నివాసంలో యువజన కాంగ్రేస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు,సామాజిక కార్యకర్త,కొడంగల్ లయన్స్ క్లబ్ అద్యక్షులు,కాంగ్రేస్ నాయకులు మురారి వశిష్ట,మునీర్ తదితరులు సీఎంను కలిశారు.ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ సమస్యలపై సీఎంకు వారు వివరించారు. రానున్న స్ధానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పార్టీ అభ్యర్దుల గెలుపుకు కృషి చేయాలని సీఎం సూచించినట్లు వారు తెలిపారు.

## ఒకేషనల్ టీచర్లకు 12 నెలలు వేతనం ఇవ్వాలి

**దౌల్తాబాద్,ఆగష్టు 11, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పనిచేస్తున్న 1,200 మంది ఒకేషనల్ టీచర్లకు 10 నెలలకు బదులుగా 12 నెలల వేతనం ఇవ్వాలని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పనిచేస్తున్న ఒకేష నల్ టీచర్ కృష్ణ సోమవారం సిఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇందుకుగాను సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు.



సిఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఒకేషనల్ టీచర్ కృష్ణ

## నాటి మాట నేడు నిజయమైంది

### - హాజీపల్లి మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్


**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
మాట ఇవ్వడం సులభం... నిలబెట్టుకోవడమే కష్టం... కష్టాన్ని జయించడమే నిజమైన మనిషి లక్షణం... ఆ లక్షణాలు మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పుష్కాలంగా ఉన్నాయని, అందుకే నాటి మాట నేడు నిజం చేశారని, నిరుపేదరాలికి ఓ గూడు దక్కిందని హాజీపల్లి గ్రామం మాజీ ఉప సర్పంచి సుదర్శన్ అన్నారు. సోమవారం హాజీపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశం కార్యక్రమంలో ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. గతంలో నిరుపేదలకు గూడు కట్టిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే నేడు ఆ మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో గ్రామ పర్యాటనకు వచ్చినప్పుడు నిరుపేద మహిళ స్వరూప పెంకుటిల్లును చూసి చెలించిపోయారని ఆయన గుర్తు చేశారు. ఆ సందర్భంగా ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చి, నేడు ఆహామీని నిలబెట్టుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్ నిరుపేదలకు ఇచ్చిన మాట నిలబెటున్టకోవడంలో ముందున్నారని, ఇలాంటి వ్యక్తి ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబానికి నిడనిచ్చి వారికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని ఆయన మీడియ ముఖంగా హామీ ఇచ్చారు. అదేవవిధంగా గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచిందని, ప్రస్తుతం ఎమ్మెల్యే సహితం గ్రామానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఉచిత వైఫై పథకాన్ని ఎమ్మెల్యే తమ గ్రామానికి కేటాయించారని, ప్రస్తుతం సుమారు 250 కనెక్షన్లు తమ గ్రామంలో గడప గడపకు అందజేస్తూ వాటి పనితీరును పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఉప సర్పంచి సుదర్శన్.

## వైభవంగా శ్రీరాఘవేంద్రస్వామి పూజలు

### -ముగిసిన ఆరాధనోత్సవాలు..పాల్గొన్న భక్తజనం



తూంకుంటలోని శ్రీగాయిత్రీమాత క్షేత్రంలో శ్రీరాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
తూంకుంటలోని శ్రీగాయిత్రీ క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగి సాయంత్రంతో ముగిశాయి. సోమవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని శ్రీగాయిత్రీ క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలు మూడవ రోజున ఘనంగా నిర్వహించారు. సాయంత్రంతో ఆరాధనోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఎస్ఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రీస్వామి వారి ఆరాధనోత్సవాలలో మూడవ రోజు ముఖ్యమైనదని అన్నారు. స్వామి వారు బృందావనం నుంచి బయటకు వచ్చి భక్తులకు ఆశీస్సులు అందించిన రోజని అన్నారు. వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రధాన అర్చకులు రాఘవేంద్ర పండితుడు స్వామి పలువురు బ్రాహ్మణులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల భక్తులతో పాటు నగరానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మృతి

**శామీర్‌పేట, ఆగష్టు 11, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచు కామిడి మధుసూదన్‌రెడ్డి (70) అనారోగ్యంతో ఉంటూ మృతిచెందారు. సోమవారం ఉదయం మూడుచింతలపల్లి గ్రామ మాజీ సర్పంచు కామిడి మధుసూదన్‌రెడ్డి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, మూడుచింతలపల్లి గ్రామ ప్రజలు అల్వాల్‌లోని ఆయన నివాసంకు వెళ్లి ప్రార్థీవదేహం వద్ద నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపంను వ్యక్తం చేశారు. సాయంత్రం అల్వాల్‌లో అంత్యక్రియలు నిర్వహించటం జరిగింది. మూడుచింతలపల్లి గ్రామ సర్పంచుగా, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి స్వర్గీయ కె.మణెమ్మ భర్త కామిడి మధుసూదన్‌రెడ్డి ఉండి ఉమ్మడి మండల అభివృద్ధికి, ఎంసిపల్లి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలో కామిడి మధుసూదన్‌రెడ్డి మంచి గుర్తింపును పొందారని అన్నారు. రాజకీయ నాయకునిగా వివిధ పార్టీల్లోనూ ఉమ్మడి మండల నాయకునిగా రాణించారు. అదే విధంగా కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాల చైర్మన్‌గా కూడ కామిడి మధుసూదన్‌రెడ్డి పనిచేసి అందరిలో, విద్యార్థుల్లోనూ మంచి గుర్తింపును పొందటం, విద్యాపరంగా పలు సేవలు అందించి కళాశాల అభివృద్ధికి కృషి చేశారని పలువురు పేర్కొన్నారు.